bpni

putting child nutrition
at the forefront
of social change

# తల్లిపాలు మరియు అనుబంధ ఆహారం



## తల్లిదండ్రులకు మార్గదర్శక సూత్రాలు.

# పరిచయం

శిశువులకు తగినంత పోషణ, ప్రేమ, వాత్సల్యం, రక్షణ అవసరం. తల్లిపాలు ఈ అవసరాలన్నీ తీర్చటమేగాక శిశువు జీవితానికి అత్యుత్తమమైన ప్రారంభాన్ని ఇస్తుంది. తల్లిపాలు ప్రకృతి సిద్ధమైనవి. తల్లిప్రేమ వలె, తల్లిపాలకు కూడా ప్రత్యామ్నాయం లేదు. శిశువుకు విజయవంతంగా తల్లిపాలు ఇవ్వటానికి మీకు సరైన సమాచారం తెలిసి ఉండాలి మరియు కుటుంబం నుంచి సమాజం నుండి మద్ధతు లభించాలి.

శిశువుకు తల్లిపాలు ఇవ్వటాన్ని సులభతరం చేసేలా గర్భిణీ దశనుంచే మహిళలకు సహాయపడే విధంగా ఈ పుస్తకాన్ని తీర్చిదిద్దారు. ఈ పుస్తకాన్ని తల్లిదండ్రులు, మాతా-శిశు సంరక్షకులు, ఇంకా తల్లిపాలను ప్రోత్సహించి, మద్దతు తెలిపి, ప్రచారం చేసే వారు ఉపయోగించవచ్చు.

- పిల్లలకు రెండు సంవత్సరముల వరకు తల్లిపాల పోషణ, అనుబంధ ఆహార పోషణ గురించి ఈ పుస్తకంలో విశదీకరించారు.
- శిశువుకు సులభమైన పద్ధతిలో తల్లిపాలు ఎలా ఇవ్వాలి. తల్లిపాల దశలో ఎదురయ్యే సమస్యలను ఎలా నివారించాలి, ఎదుర్కోవాలి అనే అంశాలను ఈ పుస్తకంలో పొందుపరచారు.
- ఉద్యోగస్తులు / కార్మికులు అయిన మహిళలు తమ శిశువులకు తల్లిపాలు ఇవ్వటాన్ని ఎలా కొనసాగించాలి. తల్లిపాలను రొమ్మునుండి చేతితో ఎలా తీయాలి అనే వాటిపై ఈ పుస్తకం మార్గదర్శనం చేస్తుంది.
- తల్లిపాలకు సంబంధించి వ్యాప్తిలో ఉన్న కాలం చెల్లిన నమ్మకాలను, భ్రమలను పటాపంచలు చేయటానికి ఈ పుస్తకం సహాయపడుతుంది.
- తల్లులకు తరచూ తలెత్తే సందేహాలను తీర్చటానికి ఈ పుస్తకం ఉద్దేశించబడింది.

(గమనిక :– ఈ పుస్తకం ఆసాంతం శిశువును "అతడు" అని, తల్లిని "ఆమె" అని సంబోధించడం జరిగింది.)

ఈ పుస్తకములోని సమాచారం మీకు మీ బిడ్డకు చాలా ఉపయోగకరమని భావిస్తున్నాము. దీనిపై మీకేమైనా సందేహాలున్నా లేదా మీ స్వానుభవాన్ని పంచుకోవాలన్నా దయచేసి మాకు వ్రాయండి.

ఇందులో పొందుపరచబడిన సమాచారం అంతటినీ మీ స్నేహితులతో మరియు బంధువులతో పంచుకోవాలని కోరుకుంటున్నాము.

bpni

putting child nutrition
at the forefront
of social change

బ్రెస్ట్‌ఫీడింగ్ ప్రమోషన్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా (BPNI)
బి.పి. - 33, పీతంపురా, ఢిల్లీ - 110 088.
ఫోన్ : +91-11-27343608, 42683059, ఫ్యాక్స్ : +91-11-27343606
E-mail:bpni@bpni.org, Website:www.bpni.org